శ్రీ హనుమద్వడవానల స్తోత్రమ్

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ హనుమద్ వడవానల స్తోత్రం - భావార్థముతో -

01. ఓం అస్య శ్రీ హనుమద్బడబానల స్తోత్ర మహా మంత్రస్య శ్రీరామచంద్ర ఋషిః, శ్రీ బడబానల హనుమాన్ దేవతా, మమ సమస్త రోగ ప్రశమనార్థం ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం సమస్త పాపక్షయార్థం శ్రీసీతారామచంద్ర ప్రీత్యర్థం హనుమద్ బడబానల స్తోత్ర జపమహం కరిష్యే॥

సముద్ర మధ్యంలో ఉద్భవించిన అగ్ని అంత తీక్షణమైన ఈ హనుమత్ బడబానల స్తోత్రాన్ని, నేను సకల వ్యాధుల నివారణకోసం, దీర్ఘాయుస్సును పొందడంకోసం, ఆరోగ్య ఐశ్వర్య ప్రాప్తి నిమిత్తం సకల పాప నివృత్యర్థం, శ్రీ రామచంద్రుని పీత్యర్థం పఠిస్తున్నాను.

- - - === - - -

02. ఓం హ్రాం హ్రీం ఓం నమో భగవతే శ్రీమహాహనుమతే ప్రకట పరాక్రమ సకలదిఙ్మండల యశోవితాన ధవళీకృత జగత్త్రితయ వజ్రదేహ, రుద్రావతార, లంకాపురీ దహన, ఉమా అనలమంత్ర, ఉదధిబంధన, దశశిరః కృతాంతక, సీతాశ్వాసన, వాయుపుత్ర, అంజనీగర్భసంభూత, శ్రీరామలక్ష్మణానందకర, కపిసైన్యప్రాకార సుగ్రీవ సాహాయ్యకరణ, పర్వతోత్పాటన, కుమార బ్రహ్మచారిన్, గంభీరనాద సర్వపాపగ్రహవారణ, సర్వజ్వరోచ్చాటన, డాకినీ విధ్వంసన,

ఓం హ్రాం హ్రీం బీజాక్షర సంయుతుడై, తన పరాక్రమము అన్ని దిక్కులోనూ, అన్ని ప్రదేశములలోనూ ప్రకాశింపచేసినవాడై, ధవళవస్త్రధారియై, వజ్రమంత కఠినమైన దేహము కలవాడు, ఈశ్వరుని అంశతో జన్మించినవాడు, సీతాశోక నివారకుడు, పార్వతీ దేవి పవిత్ర మంత్ర స్వరూపుడు, దశకంఠుడైన రావణుని గర్వ మణచినవాడు, వాయు పుత్రుడు, అంజనీ దేవికి జన్మించినవాడు, రామలక్ష్మణులకు ఆనందప్రదాత, వానర సేనా నాయకుడు, సుగ్రీవ సహాయకుడు, కుమార బ్రహ్మచారి, గంభీరమైన స్వరము కలవాడు, గ్రహముల వలన కలిగే సర్వ బాధలను నివారించువాడు, డాకినీ శక్తులను నివారించువాడు ఈ జగత్తుకు ఆధారభూతుడైన శ్రీ మహా హనుమంతునకు నమస్కరిస్తున్నాను.

\- - - === - - -

03. ఓం హ్రాం హ్రీం ఓం నమో భగవతే మహావీరవీరాయ, సర్వ దుఃఖనివారణాయ, గ్రహమండల-భూతమండల- సర్వ పిశాచ మండలోచ్చాటన, భూతజ్వర-ఏకాహికజ్వర-ద్వ్యాహిక జ్వర-త్ర్యాహికజ్వర-చాతుర్థికజ్వర-సంతాపజ్వర-విషమజ్వర-తాపజ్వర-మాహేశ్వర వైష్ణవ జ్వరాన్ ఛింది ఛింది, యక్ష రాక్షస భూతప్రేతపిశాచాన్ ఉచ్చాటయ ఉచ్చాటయ,

ఓం హ్రాం హ్రీం బీజాక్షరయుతుడు, మహా వీరుడు, సర్వ దుఃఖములను నిర్మూలించు వాడు, అన్ని గ్రహబాధలను, భూత ప్రేత, పిశాచాది బాధలను తొలగించువాడు, భూత సంబంధమైన జ్వరములు, ఒకటి, రెండు, మూడు, నాలుగు రోజుల జ్వరములు, సంతాప జ్వరములు, విష జ్వరములు, మానసిక అశాంతితో కూడిన జ్వరములు, మహేశ్వర వైష్ణవ జ్వరములు, యక్ష, బ్రహ్మ రాక్షస, భూత ప్రేతాది బాధలు తొలగించే శ్రీ మహా హనుమంతునకు ప్రణమిల్లుతున్నాను.

\- - - === - - -

04. ఓం హ్రాం హ్రీం ఓం నమో భగవతే శ్రీమహాహనుమతే, ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః అం హాం- హాం హాం హాం ఔం సౌం ఏహి ఏహి, ఏహి

ఓం హం ఓం హం ఓం హం ఓం నమో భగవతే శ్రీమహా హనుమతే శ్రవణచక్షుర్భూతానాం శాకినీ డాకినీ విషమ దుష్టానాం సర్వవిషం హర హర, ఆకాశ భువనం భేదయ భేదయ ఛేదయ ఛేదయ మారయ మారయ శోషయ శోషయ మోహయ మోహయ జ్వాలయ జ్వాలయ ప్రహారయ ప్రహారయ సకల మాయాం భేదయ భేదయ,

ఓం హ్రాం హ్రీం బీజాక్షరయుత హనుమంతుడు, ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః, అం హాం హాం, ఔం సౌం ఏహి ఏహి ఏహి, ఓం హం, ఓం హం, ఓం హం, ఓం హం ఇత్యాది బీజాక్షరములచే కూడబడినవాడై, నా నేత్రములను, కర్ణములను ఆక్రమించిన అన్ని భూత బాధలను, శాకిని డాకిని వంటి దుష్ట పిశాచములను, అన్ని రకముల విషములను తొలగించుగాక. భూన భోంతరాలను బ్రద్దలు కొట్టి, ఛేదించి, అన్ని రకములైన మాయలను మర్దించి, ఆకర్షించి, శోషింపచేసి, కాల్చి బూడిద చేసి, భేదించవలసినదిగా శ్రీ మహా హనుమంతుని ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

05. ఓం హ్రాం హ్రీం ఓం నమో భగవతే శ్రీమహాహనుమతే సర్వ గ్రహోచ్చాటన పరబలం క్షోభయ క్షోభయ సకలబంధన మోక్షణం కురు కురు, శిరఃశూల గుల్ఫశూల సర్వశూలా

న్నిర్మూలయ నిర్మూలయ, నాగపాశ అనంత వాసుకి తక్షక కర్కోటక కాలియాన్, యక్షకుల జలగత బిలగత రాత్రించర దివాచర సర్వాన్నిర్విషం కురు కురు స్వాహా

ఓం హ్రాం హ్రీం బీజాక్షరయుతుడైన మహా హనుమా! అనుగ్రహముతో సమస్త గ్రహ బాధలను తొలగింపచేసి, నన్ను అన్ని బాధలనుండి, కారాగృహ బాధలనుండి విముక్తి కలిగించు. శిరో బాధలనుండి, కీళ్ల బాధలనుండి, వాత రోగ బాధలనుండి, సకల బాధల నుండి నివారణ కల్పించి, అనంత వాసుకి తక్షక కర్కోటక మొదలైన నాగ పాశములనుండి విముక్తి ప్రసాదించి, యక్ష బాధలనుండి, జలచరములనుండి, గుహలలో వసించే జంతువులనుండి, రాత్రి పగలు చరించే ప్రాణులనుండి సంభవించే అన్ని విష బాధలనుండి రక్షించవలసినదిగా శ్రీ మహా హనుమంతుని ప్రార్థిస్తున్నాను.

– – – === – – –

06. రాజభయ చోరభయ పరయంత్ర పరమంత్ర పరతంత్ర పరవిద్యా చ్ఛేదయ ఛేదయ స్వమంత్ర స్వయంత్ర స్వవిద్యాః ప్రకటయ ప్రకటయ, సర్వారిష్టాన్నాశయ నాశయ, సర్వశత్రూ న్నాశయ నాశయ, అసాధ్యం సాధయ సాధయ హుం ఫట్ స్వాహా॥

రాజ దండనము, చోర భయము, ఇతర మంత్రములు, ఇతర యంత్రములు, ఇతర తంత్రములు, ఇతర విద్యల వలన కలిగే దుష్పరిణామాలను తొలగించి, నీ మంత్రముల, నీ యంత్రముల, నీ తంత్రముల, నీ జ్ఞాన శక్తిని మాకు ప్రసాదించుము.

సకల అరిష్టములను నాశనం చేసి, శత్రు బాధలను తొలగించి, అసాధ్యమయిన దానిని సాధ్యం చేసి అనుగ్రహించవలసినదిగా శ్రీ మహా హనుమంతుని ప్రార్థిస్తున్నాను.

– – – === – – –

॥ ఇతి శ్రీ విభీషణ కృతం హనుమద్వడవానల స్తోత్రం సంపూర్ణమ్ ॥

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)